క్లుప్తంగా

ప్రజలకు చేరువుగా వైద్య సేవలు



మాట్లాడుతున్న సత్యనారాయణ

సరుబుజ్జిలి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత చేరువుగా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకరావాలని మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ తెలిపారు. పురుషోత్తపురం గ్రామ కిల్లి వెంకటప్పలనాయుడు స్మారక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు శుక్రవారం నిర్వహించిన వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. పంచాయతీ ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, వైద్యాధికారి సోనియా పాల్గొన్నారు.

బోర్లు బాగుచేశారు..



తాగునీటి బోరును బాగు చేస్తున్న దృశ్యం

కొత్తూరు: మండల కేంద్రంని పలు వీధుల్లో పాడైన తాగునీటి బోర్లను సర్పంచ్ పడాల కృష్ణవేణి ఆదేశాల మేరకు బోర్ మెకానిక్‌లు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. స్థానిక రామ మందిరం, పీఏసీఎస్ కార్యాలయం సమీపంలో ఉన్న బోర్లుతో నాటు పలు వీధుల్లో ఉన్న బోర్లును బాగు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పడాల లక్ష్మణరావు పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలి



పార్టీ నాయకులతో చర్చిస్తున్న వరుదు వంశీకృష్ణ

సారవకోట: నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పుట్టినరోజు ఈ నెల 7న ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ సూచించారు. కార్యక్రమాల నిర్వహణపై పార్టీ నాయకులతో శుక్రవారం అలుదు గ్రామంలో చర్చించారు. పార్టీ శ్రేణులంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా చూడాలని, పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జేసీసీ కన్వీనర్ నక్క తులసీదాస్, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు పల్లి కృష్ణారావు, రావాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస: రాష్ట్ర అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కుద్దిరాం గ్రామంలో జగనన్న మాట–నాని అన్న బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పలువురు మహిళలు, యువత, లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం జగన్ పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రైతులకు, మహిళలకు, యువతకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ చరిత్రలోనే గొప్ప పాలనాధ్యక్షుడిగా సీఎం జగన్ పేరుగాంచారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు సాదు చిరంజీవి, మామిడి రమేష్ కుమార్, కుప్పిలి సత్యనారాయ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కొత్తూరు: పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలని, చార్జీలు పెంచడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అన్ని కుటుంబాలకు వంద లోపు విద్యుత్ యూనిట్లు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్నారు. సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, టి.తెల్లన్న, రమేష్, రామారావు పాల్గొన్నారు.

● ఇంటి వద్దకే వైద్యం



పాతపట్నం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-2లో బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేపట్టారు. మంచం పట్టిన రోగులు, బీపీ, సుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. - పాతపట్నం

● విత్తన శుద్ధితో మేలు



బీజామృతంతో విత్తన శుద్ధి చేయడం ద్వార ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చును అని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ ఎస్.సూర్యనారాయణ అన్నారు. కొత్తూరులో శుక్రవారం బీజామృతంతో రైతులతో వరి విత్తనాలను శుద్ధి చేయించారు. చీడపీడలు, తెగుళ్ల దరి చేరవన్నారు. ఎకరాకు సరపడే వరి విత్తనాలకు కేవలం పది రూపాయల విలువ చేసిన బీజామృతం సరిపడుతుందన్నారు. ఐసీఆర్పీలు అల్లు మాధవి, రమణమ్మ, శ్రీలత పాల్గొన్నారు. - కొత్తూరు

● దుకాణాల్లో తనిఖీలు



మత్తు పదార్థాలు, వాటికి సంబంధించిన వస్తువులు విక్రయించినా, రవాణా చేసినా కేసులు నమోదు చేస్తామని పాతపట్నం సీఐ ఎం.వినోద్‌బాబు హెచ్చరించారు. పాతపట్నం మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ జి.సింహాచలం, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. - పాతపట్నం

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- కొంచాడ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం

పొందూరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొంచాడ పంచాయతీలో చిన్న కొంచాడ, యాగాటిపేట, లుట్టపేట గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటా సంతోషాన్ని నింపుతున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడ ఎంతో ఆనందంగా ఉందన్నారు.

కాలువలు, రోడ్లు నిర్మించాలని స్పీకర్‌ను ఆయా గ్రామస్తులు కోరారు. తొలుత యాగాటిపేట, లుట్టపేట గ్రామాల్లో రూ.11లక్షల నిధులతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, సర్పంచ్ పెయ్యల అనూరాధ, ఎంపీటీసీ కిల్లాన సూర్యారావు, పార్టీ నాయకులు వండాన వెంకటరావు, తవిటినాయుడు, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం



మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోత్స్న

పొందూరు: చెడు వ్యసనాల బారిన పడి యువత, విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని పొందూరు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న తెలిపారు. స్థానిక మానసవేణి పాఠశాలలో శుక్రవారం బాల కార్మికుల నిర్మూలన, మాదక ద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడారు. మోసపూరిత వ్యక్తులు, కొత్త వ్యక్తులను నమ్మకూడదని, వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మంజుల మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన వ్యవస్థను అరికట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. పాఠశాలలకు వెళ్లకుండా.. పని చేస్తున్న పిల్లలు తారసపడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఎం.కిశోర్, న్యాయవాదులు కె.రమణమూర్తి, కె.బ్రహ్మాజీ, రాము పాల్గొన్నారు.

సేవలే ఉద్యోగికి గుర్తింపు



ఆమదాలవలస రూరల్: ఈఓపీఆర్డీ రేణుకను సన్మానిస్తున్న ఉద్యోగులు



సారవకోట: ఏపీఓను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆమదాలవలస రూరల్: ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ సేవలు అందజేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మండల ప్రత్యేకాధికారి కాశేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీగా విధులు నిర్వహించిన మొజ్జాడ రేణుక సారవకోట మండల పరిషత్ కార్యాలయానికి ఈఓపీఆర్డీగా బదిలీపై వెళ్లారు. పంచాయతీ కార్యదర్శులంతా కలిసి శుక్రవారం ఈఓపీఆర్డీ రేణుకను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహసీల్దార్ గణపతి, పంచాయతీ కార్యదర్శులు బి.నాగరాజు, ఎస్.హరీష్, పి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఓకి సన్మానం

సారవకోట: పదవీ విరమణ పొందిన జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ సత్యమూర్తికి శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సన్మానించారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, ప్రత్యేకాధికారి జయరాజ్, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్ శంకరబాబు, పలువురు అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రుచి, శుచి తప్పనిసరి



ఎల్.ఎన్.పేట: భోజనాలను పరిశీలిస్తున్న ఎంపీపీ జ్యోతిలక్ష్మి



హిరమండలం: మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈఓలు

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వండిపెడుతున్న జగనన్న గోరుముద్ద రుచికరంగా ఉండాలని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరును శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందివ్వాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్ద పేరుతో సరికొత్త మెనూతో అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. విద్యార్థులందరూ రాగి జావ ప్రతీరోజు తీసుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జేసీఎస్ ఇన్‌చార్జి పెనుమజ్జి విష్ణుమూర్తి, స్థానిక సర్పంచ్ ముగడ దివాకర్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.కె.మిశ్రో తదితరులు పాల్గొన్నారు.

కిట్టలపాడు ప్రాథమిక పాఠశాలలో..

హిరమండలం: మండలంలోని కిట్టలపాడు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓలు కె.రాంబాబు, టి.షణుఖరావు శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

వంతెన నిర్మించాలి



బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న ప్రజలు

సరుబుజ్జిలి: వంశధార నాగావళి అనుసంధాన కాలువ నిర్మాణంలో భాగంగా అమృత లింగానగరం వద్ద నడక వంతెన నిర్మించాలని అమృత లింగానగరం, కడగండి, జంబాడ, మురగడ, బూచేంద్రి, బప్పడాం గ్రామాల వాసులు శుక్రవారం వంశధార అధికారులను కోరారు. బ్రిడ్జి లేకపోవడంతో కాలువ అవతల వ్యవసాయ భూములను సాగుచేసేందుకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నామన్నారు. స్పందన కార్యక్రమంలో ఇదే సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించనున్నామన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

బూర్జ: మండలంలోని కళపర్తి పంచాయతీ మెయిన్ వీధి కుళాయి మోటార్ కాలిపోవడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని సర్పంచ్ బి.వి.నాయుడు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. సర్పంచ్ స్పందించి సొంత నిధులు వెచ్చించి కొత్తగా 2–హెచ్‌పీ మోటార్ వేయించారు.

గురుకులంలో మిగుల సీట్లుకు ప్రవేశ పరీక్ష



బాలికల గురుకులంలో ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పాతపట్నం: పాతపట్నం డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మిగులు సీట్లుకు శుక్రవారం ప్రవేశ పరీక్షను నిర్వహించామని ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార తెలిపారు. 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలు ఉన్న సీట్లుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించామని, పాతపట్నం గురుకులంలో 6వ తరగతికి 5 సీట్లు, 7వ తరగతికి 5 సీట్లు భర్తీ చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో..

పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 7 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లు భర్తీ కోసం ప్రవేశ పరీక్షలు శుక్రవారం నిర్వహించామని ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి తెలిపారు. 7వ తరగతికి 17 మంది, 8వ తరగతికి 13 మంది, 9వ తరగతికి 12 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, త్వరలోనే ఫలితాలను తెలియజేస్తామన్నారు.

ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం



హిరమండలం: మాట్లాడుతున్న తహసీల్దార్ మురళీమోహన్

ఆమదాలవలస రూరల్: ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని తహసీల్దార్ గణపతి రావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బీఎల్వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. 2024 జనవరి 1వ తేదీకి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు నమోదు చేయాలన్నారు. ప్రతి బీఎల్వో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించి డబుల్ ఎంట్రీ, మరణించిన ఓటర్లను తొలగింపు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను నమోదు చేసి నివేదికలు సమర్పించాలన్నారు. ఓటరు తనిఖీలు చేసే సమయంలో రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్‌లను సమన్వయం చేసి హాజరు అయ్యేలా చూడాలన్నారు. ఎలక్షన్ డీటీ నాయక్, బూర్జ, ఆమదాలవలస మండలాల బీఎల్వోలు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా ఉండాలి

హిరమండలం: గ్రామాల్లో చేపడుతున్న ఓటర్ల సర్వే పారదర్శకంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ బి.మురళీమోహన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యలయ సమావేశ మందిరంలో ఎల్ఎన్‌పేట, హిరమండలం మండలాలకు చెందిన బీఎల్ఓలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలరోజులపాటు చేపట్టే ఓటరు జాబితాపై ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలన్నారు. ఈ సర్వేలో ఎటువంటి అవకతవకలకు తోవివ్వకుండా జాగ్రత్తపడాలన్నారు. ఉప తహసీల్దార్ శైలజ, రెవెన్యూ సిబ్బంది సోమేశ్వరరావు, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

నేటినుంచి జగనన్న సురక్ష గ్రామసభలు

పొందూరు: జగనన్న సురక్ష గ్రామసభలను శనివారం నుంచి నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, గ్రామలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు పప్పల రమేష్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ సునీల్, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, బాడాన కృష్ణ పాల్గొన్నారు.

నరసన్నపేట: మండలంలో శనివారం నుంచి జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.మధుసూదనరావు తెలిపారు. సచివాలయాల వారిగా సభలు నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ ఒక టీంకు, ఎంపీడీఓ మరో టీంకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

హిరమండలం: మండలంలోని 13 సచివాలయాల్లో ఈ నెల 1వ తేదీ నుంచిజగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ, బొడ్డేపల్లి శైలజ, తహసీల్దార్ బి.మురళీ మోహన్ తెలిపారు. 8 మందితో కూడిన రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు.

సరుబుజ్జిలి: జగనన్న సురక్ష కార్యక్రమంపై పురుషోత్తపురం గ్రామ సచివాలయంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సరుబుజ్జిలి ఉపసర్పంచ్ పైడి నర్సింహప్పారావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి అత్తులూరి రవికాంత్, సచివాలయం మండల అధికారి జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

పాతపట్నం: మండలంలోని ఏ.ఎస్.కవిటి, తెంబూరు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష సర్వేపై మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపీఆర్డీ ప్రసాద్ పండా, గృహ సారథులు పాల్గొన్నారు.

కొత్తూరు: ఈ నెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లు మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కామక త్రినాథరావు, లోతుగెడ్డ తిరుపతిరావు తెలిపారు. కర్లెమ్మ, నివగాం, సిరుసువాడ, సోమరాజపురం, వసప, మదనాపురం, మాతల గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్షపై అవగాహన సదస్సులు నిర్వహించారు.

ఎల్.ఎన్.పేట: జగనన్న సురక్ష కార్యక్రమంలో అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, జేసీఎస్ ఇన్‌చార్జి పెనుమజ్జి విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని లక్ష్మీనర్సుపేట, తురకపేట గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ ముగడ దివాకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: ఈ నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి టి.భవానీ శంకర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షించారు. ఎంపీడీఓ చంద్రకుమారి, ఈఓపీఆర్డీ తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు

- ఆర్బీకేల ద్వారా రైతులకు పూర్తిస్థాయి సేవలు
- స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆర్బీకే వద్ద రైతులకు విత్తనాలు అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



ఇంటింటికీ మంచినీటి కుళాయిలకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఓ.వి.పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల ఒప్పివాడలో సుమారు రూ.51.50 లక్షల నిధులతో జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆర్బీకేల ద్వారా రైతులకు పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ ఎరువులు అందజేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకుడు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగేలా మాట్లాడటం, అధికారులకు ఫోన్‌లో బెదిరించడం సరికాదన్నారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధికి.. ఈ నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధికి సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరావు, సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు పాల్గొన్నారు.